ప్రతి ఇంటా ఇంకుడు గుంత అవసరం

ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

మియాపూర్: ప్రతి ఒక్కరూ ఇంటి వద్ద తప్పనిసరిగా ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకొని వర్షపునీటి వడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించాలని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పేర్కొన్నారు. మియాపూర్ డివిజన్ జేపీనగర్ కాలనీలో సివరేజ్ పైప్‌లైన్, వ్యర్థాల తొలగింపు, ఇంటింటా ఇంకుడు గుంతల నిర్మాణం, సివరేజ్ ఓవర్స్‌లో ఫ్రీ-సిటీ, భూ గర్భ జలాలు పెంచడమే లక్ష్యంగా డిసెంబర్ 31వ తేదీ వరకు 90 రోజుల పాటు నిర్వహించే కార్యక్రమానికి కార్పొరేటర్ నాగేందర్‌యాదవ్, జలమండలి జీఎం బ్రీజేష్ కుమార్‌లతో కలిసి జెండా ఊపి వాహనాలను ప్రారంభించారు జలమండలి అధికారులు డీజీఎం వెంకటేశ్వర్లు, మేనేజర్లు సుబ్రమణ్యం, పూర్ణేశ్వరి, సునిత, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేద్దాం

మణికొండ: మున్సిపాలిటీ పరిధిలో ఉన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి తమ వంతు కృషి చేద్దామని బీఆర్ఎస్ పార్టీ మణికొండ మున్సిపల్ అధ్యక్షుడు సీతారాం అన్నారు. బుధవారం నెక్నాంపూర్‌లోని పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపాలిటీ పరిధిలో ట్రాఫిక్, విద్యుత్, రోడ్లు, మంచినీరు, వీధి దీపాలు, బస్‌స్టాప్‌ల నిర్వహణ తదితర సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా కృషి చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ అధ్యక్షుడు ధన్‌రాజ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


మక్తామహబూబ్‌పేట్‌లో ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ శ్రీకాంత్


మదీనాగూడలో కాంగ్రెస్ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్


ఖాజాగూడలోని బీఆర్ఎస్ కార్యాలయంలో కార్పొరేటర్ సాయిబాబా

మహాత్ముడి మార్గం స్ఫూర్తిదాయకం

వాడవాడలా ఘనంగా జాతిపిత జయంతి • గాంధీ చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి


మాదాపూర్ స్వాతి స్కూల్‌లో..

శేరిలింగంపల్లిజోన్ బృందం: జాతిపతి మహాత్మా గాంధీ జయంతి వేడుకలను శేరిలింగంపల్లి జంట సర్కిళ్ల పరిధిలో బుధవారం ఘనంగా నిర్వహించారు. గచ్చిబౌలి, కొండాపూర్, శేరిలింగంపల్లి, చందానగర్, మియాపూర్, హఫీజ్‌పేట్, మాదాపూర్ డివిజన్లలోని పలుకాలనీలు, బస్తీలలో గాంధీజీ విగ్రహాలు, చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్యం కోసం గాంధీజీ చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఆయా చోట్లలో గాంధీజీ కలలు కన్న భారత్ నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలని వక్తలు సూచించారు.పలు చోట్ల సేవా కార్యక్రమాలను, అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు చేపట్టారు.

- వైశాలినగర్‌లో వాహనాలకు అమర్చుకున్న స్పీకర్ల ద్వారా వందేమాతరం, జనగణమన గీతాలను కార్పొరేటర్ జగదీశ్వర్‌గౌడ్ చేతుల మీదుగా ప్రారంభించారు.


బీజేపీ రాష్ట్ర నేత రవికుమార్ యాదవ్..


జీహెచ్‌ఎంసీ వెస్ట్‌జోన్ కార్యాలయంలో జెడ్‌సీ ఉపేందర్‌రెడ్డి అధికారులు


పాపిరెడ్డినగర్‌లో..


హెచ్‌సీయూలో రిజిస్ట్రార్ డాక్టర్ దేవేష్ నిగమ్..



సందడిగా బతుకమ్మ

శేరిలింగంపల్లి: నల్లగండ్ల హుడా రెసిడెన్షియల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. ఎంగిలి బతుకమ్మతో ప్రారంభమయ్యే ఉత్సవాలు సద్దుల బతుకమ్మతో ముగుస్తాయని కాలనీ మహిళా సంఘం ప్రకటించింది. మినీ భారత్‌ను తలపించే నల్లగండ్లలో జరిగిన బతుకమ్మ సంబురాల్లో దేశంలోని పలు ప్రాంతాల నుంచి విచ్చేసిన మహిళలు పాల్గొని సందడి చేశారు.


మియాపూర్, శ్రీజ బృందావనం కాలనీలో బతుకమ్మ వేడుకలు

4న ఏబీవీపీ బతుకమ్మ వేడుకలు

రాయదుర్గం: తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలను గచ్చిబౌలిలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో నిర్వహించేందుకు అఖిల భారత విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఏర్పాట్లు చేసిందని ఏబీవీపీ హెచ్‌సీయూ అధ్యక్షుడు బాలకృష్ణ తెలిపారు. శుక్రవారం సాయంత్రం 7.30 గంటలకు క్యాంపస్‌లోని వివేకానంద అమెనిటీస్ ప్రాంతంలో ఈ బతుకమ్మ వేడుకలను నిర్వహించాలని తలపెట్టినట్లు ఆయన వివరించారు.

90 రోజుల ప్రత్యేక డ్రైవ్ షురూ


నానక్‌రాంగూడలో కార్యక్రమాన్ని ప్రారంభించిన కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి


రాజీవ్ గృహకల్పలోలో కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్

రాయదుర్గం/శేరిలింగంపల్లి: సీవరేజ్ పైప్‌లైన్ల వ్యర్థాల తొలగింపు, ఇంటింటా ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టడమే లక్ష్యంగా పనిచేయాలని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి స్పష్టం చేశారు. గచ్చిబౌలి డివిజన్ నానక్‌రాంగూడలో జలమండలి ఆధ్వర్యంలో బుధవారం 90 రోజుల పాటు నిర్వహించే స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఈ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని డిసెంబర్ 31వ తేదీవరకు నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమం ద్వారా భూగర్భ డ్రైనేజీ పైప్‌లైన్ల స్థితి, సామర్థ్యం పరిశీలన, అవసరమైతే వాటి సామర్థ్యం పెంచడం, కాలం చెల్లినపైప్‌లైన్ల మార్పు, నిత్యం పొంగే మ్యాన్‌హోళ్లను గుర్తించి, ఆసమస్యను శాశ్వతంగా పరిష్కరించడం లాంటివి చేస్తారన్నారు. జలమండలి మేనేజర్ నరేందర్‌రెడ్డి, నాయకులు శివసింగ్, మీన్‌లాల్‌సింగ్, కైలాష్‌సింగ్, ప్రకాశ్, బబ్లూ, శ్రీకాంత్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, లోకేందర్‌రెడ్డి, చంద్రశేఖర్, లడ్డూ పాల్గొన్నారు.

పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యత: కార్పొరేటర్ రాగం

కాలనీలు, బస్తీలలో పరిశుభ్రమైన వాతావరణం నెలకొనడానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతామని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ పేర్కొన్నారు. శేరిలింగంపల్లిలో బుధవారం 90 రోజులపాటు నిర్వహించే స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని ఆయన బుధవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... డ్రైనేజీ సమస్యలను దూరం చేయాలనే సంకల్పం, సీవరేజ్ సిస్టమ్‌ను సరిచేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. జలమండలి మేనేజర్ అభిషేక్‌రెడ్డి, నాయకులు వీరేశంగౌడ్, శ్రీకళ, బసవయ్య, కుటుంబరావు, కుమారి, లక్ష్మీ, నర్సింహారావు, కొండల్‌రెడ్డి పాల్గొన్నారు.

రోడ్డుకు మరమ్మతులు

రామచంద్రాపురం(పటాన్‌చెరు): తెల్లాపూర్ నైబర్‌హుడ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం తెల్లాపూర్‌లోని రేడియల్ రోడ్డుకు మరమ్మతులు చేపట్టారు. ఈ సందర్భంగా తెల్లాపూర్ నైబర్‌హుడ్ అసోసియేషన్ అధ్యక్షుడు రమణ మాట్లాడుతూ.. శేరిలింగంపల్లి పరిధిలోని గోపనపల్లి తండా నుంచి కొల్లూరు రింగ్ రోడ్డు వరకు నిర్మించిన రేడియల్ రోడ్డు అసంపూర్తిగా ఉండడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకుపోవడంతో పనులు చేపట్టారు.

పిల్లలకు ఆరోగ్య శ్రీ సేవలు


కొండాపూర్ జిల్లా ఆస్పత్రిలో రోగులతో మాట్లాడుతున్న ఆరోగ్య శ్రీ ట్రస్ట్ సీఈఓ విశాలాక్షి

గచ్చిబౌలి: అనారోగ్యంతో బాధపడుతున్న చిన్నారులకు పూర్తి స్థాయిలో ఆరోగ్య శ్రీ సేవలు అందించాలని రాష్ట్ర ఆరోగ్య శ్రీ ట్రస్ట్ ఈసీవో విశాలాక్షి తెలిపారు. కొండాపూర్ జిల్లా ఆస్పత్రిని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఐదేళ్లలోపు చిన్నారులకు ఆధార్ కార్డుతో సంబంధం లేకుండా ఆరోగ్య శ్రీ పథకం కింద వైద్య సేవలందించాలని డాక్టర్లకు సూచించారు. ఫీవర్ కేసులకు ఆరోగ్య శ్రీ పథకం వర్తిసుందన్నారు. అనంతరం ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అనురాగిని రెడ్డితో సమావేశమయ్యారు. ఆస్పత్రికి వచ్చే రోగుల సంఖ్య అడిగి తెలుసుకున్నారు.

నేటి నుంచి దేవీశరన్నవరాత్రులు

పటాన్‌చెరు టౌన్: పట్టణంలోని మహంకాళి దేవాలయం, టోల్‌గేట్ సమీపంలోని రామలింగేశ్వర దేవాలయం, నవపాన్ సమీపంలోని రేణుక ఎల్లమ్మ దేవస్థానం, చైతన్యనగర్ కాలనీలోని మహదేవుని ఆలయాల్లో నేటి నుంచి దేవీశరన్నవరాత్రులు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయాల నిర్వాహకులు పేర్కొన్నారు. బుధవారం మహోత్సవాలకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు.

క్లీన్ అండ్ గ్రీన్‌లో వారి పాత్ర కీలకం

హెచ్‌సీయూ రిజిస్ట్రార్ డాక్టర్ దేవేష్ నిగమ్

రాయదుర్గం: హెచ్‌సీయూను క్లీన్ అండ్ గ్రీన్ క్యాంపస్ రూపకల్పనలో ఎన్ఎస్ఎస్ సెల్, హార్టీకల్చర్, శానిటేషన్ విభాగాల పాత్ర కీలకమని హెచ్‌సీయూ రిజిస్ట్రార్ డాక్టర్ దేవేష్ నిగమ్ పేర్కొన్నారు. గచ్చిబౌలిలోని హెచ్‌సీయూ స్వచ్ఛతాహీసేవా, స్వచ్ఛతా పక్వాడా కార్యక్రమాల ముగింపు కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వలంటీర్లకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... స్వచ్ఛతా హీ సేవా, స్వచ్ఛతా పక్వాడా కార్యక్రమాల నిర్వహణలో క్యాంపస్ క్లీనప్ డ్రైవ్ చేపట్టి పరిశుభ్ర వాతావరణం నెలకొనేలా చేయడం హర్షణీయమన్నారు. త్వరలో ప్రత్యేక గ్రామ శిబిరానికి వెళ్లాలని ఎన్ఎస్ఎస్ సెల్ నిర్ణయించడం హర్షణీయమన్నారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ బి.కృష్ణయ్య, ఎన్ఎస్ఎస్ హెచ్‌సీయూ సెల్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ భీంసింగ్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ భాసెట్టి లత, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



సర్టిఫికెట్లను ప్రదానం చేస్తున్న రిజిస్ట్రార్ దేవేష్‌నిగమ్, కోఆర్డినేటర్ కృష్ణయ్య

‘స్వచ్ఛత హీ సేవా’పై అవగాహన


చందనగర్ పీజేఆర్ స్టేడియంలో అవగాహన కల్పిస్తున్న డీసీ మోహన్‌రెడ్డి


చెత్త వేస్తున్న ప్రాంతాలలో ముగ్గులు వేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు

బహిరంగ ప్రదేశాలలో చెత్త వేసిన చోట ముగ్గులు

చందానగర్: చందానగర్‌లోని పీజేఆర్ స్టేడియంలో బుధవారం ఉదయం వాకర్స్, క్రీడాకారులకు, విద్యార్థులు, వృద్ధులు, స్థానికులకు స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంపై ఉప కమిషనర్ మోహన్‌రెడ్డి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. చెత్తాచెదారం చెత్త ఆటోలనే వేయాలన్నారు. బహిరంగా ప్రదేశాలలో, ఎక్కడ పడితే అక్కడ చెత్త చెదారం వేయవదన్నారు. ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే మనం ఆరోగ్యంగా ఉంటామన్నారు. అనంతరం స్టేడియంలో ఉన్న వారందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఏఎంఓహెచ్ డాక్టర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రదేశాలలో ముగ్గులు...

చందానగర్ సర్కిల్ 21 పరిధిలో బహిరంగ ప్రదేశాలలో చెత్త చెదారం వేస్తున్న చోట పారిశుద్ధ్య కార్మికులు ఆ బహిరంగ ప్రదేశాలను శుభ్రం చేసి ముగ్గులు వేశారు. ఈ ప్రదేశాలను డీసీ మోహన్‌రెడ్డి సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా బహిరంగ ప్రదేశాలలో చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలని, చెత్త వేస్తున్న వారిని గుర్తించి జరిమాన విధించాలని పారిశుద్ధ్య అధికారులకు డీసీ మోహన్‌రెడ్డి ఆదేశించారు.

- జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా చందానగర్ సర్కిల్-21 కార్యాలయంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఏఎంసీ కృష్ణ, డాక్టర్ రవికుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత

ప్రాంతీయ భవిష్యనిధి కమిషనర్ విశాల్ అగర్వాల్

పటాన్‌చెరు టౌన్: పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యతని ప్రాంతీయ భవిష్యనిధి కమిషనర్ విశాల్ అగర్వాల్ అన్నారు. బుధవారం గాంధీ జయంతి నేపథ్యంలో ‘స్వచ్ఛతా హీ సేవ -2024’ కార్యక్రమంలో భాగంగా ‘స్వచ్ఛ భారత్ దివస్’ ని ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ ప్రాంతీయ కార్యాలయం వద్ద శ్రమదానం, మొక్కలు నాటారు. అనంతరం నిత్యం కార్యాలయాన్ని శుభ్రం చేసే కార్మికులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా విశాల్ అగర్వాల్ మాట్లాడుతూ.. పరిసరాల పరిశుభ్రతే మన ఆరోగ్యానికి భద్రతని, అందరూ పరిశుభ్రత పాటించాలని సూచించారు. కార్యక్రమంలో పీఎఫ్ కార్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరి

పటాన్‌చెరు సీఐ ప్రవీణ్ రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న సీఐ ప్రవీణ్ రెడ్డి

పటాన్‌చెరు టౌన్: వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పటాన్‌చెరు సీఐ ప్రవీణ్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పటాన్‌చెరు డివిజన్‌లో డీసీఎం డ్రైవర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డ్రైవర్లు మద్యం సేవించి, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయొద్దని, అలా చేయడం వల్ల ప్రమాదాలు జరిగి, అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని.. కుటుంబాలు రోడ్డున పడుతున్నాయన్నారు. ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ రూల్స్ తప్పనిసరిగా పాటించాలన్నారు. అదే విధంగా వాహనాలు ఎక్కడ పడితే అక్కడ పార్కింగ్ చేయరాదన్నారు. వాహనాల ఇన్సూరెన్స్ ఇన్‌టైంలో పూర్తి చేయాలన్నారు. అనంతరం సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యుడు రాజయ్య మాట్లాడుతూ.. ట్రాన్స్‌పోర్టు కార్మికులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో సీఐటీయూ నాయకులు పాండురంగారెడ్డి, నాగేశ్వరరావు, డీసీఎం డ్రైవర్ల యూనియన్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కృష్ణలు ప్రసంగించారు. అనంతరం యూనియన్ గుర్తింపు కార్డులను సీఐ ప్రవీణ్‌రెడ్డి డ్రైవర్లకు అందజేశారు. ఈ సమావేశంలో ఎస్ఐ ఆసిఫ్ అలీ, డీసీఎం యూనియన్ నాయకులు ఋషి, అతిక్, జనార్దన్ రెడ్డి పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

కూకట్‌పల్లి: జవహర్‌లాల్ మంచ్ స్టేట్ కో ఆర్డినేటర్ జిట్టా సునీల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి సందర్భంగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. బాలాజీనగర్ డివిజన్ ప్రగతినగర్ కమ్యూనిటీ హాల్‌లో పిల్లలకు అసవరమైన మందులను ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో బండి రమేష్, వెంకటేశ్వరరావు, వేణు, లక్ష్మణ్, రాహుల్ సింగ్, సుశీల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సేవా భారతి ట్రస్ట్ సేవలు అభినందనీయం

మోతీనగర్: సేవ చేయడానికి మనస్సుంటే మార్గం ఉంటుందనడానికి నిదర్శనమే సేవా భారతి చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు అని బొండాడ గ్రూప్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బి.రాఘవేంద్రరావు అన్నారు. బుధవారం మూసాపేట డివిజన్ మోతీనగర్ శంకరమఠం ఆవరణలో సేవా భారతి పబ్లిక్ చారిటబుల్ ట్రస్ట్ 18వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ సంపాదించిన దానిలో కొంతైనా సమాజాభివృద్ధి కోసం వెచ్చించాలని కోరారు. త్రీడోస్ ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఐఆర్ శేఖర్‌రావు మాట్లాడుతూ వయోవృద్ధులు అయినప్పటికీ యువకులతో సమానంగా 18 సంవత్సరాలుగా సేవ చేయటం గొప్ప విషయమని తెలిపారు. కార్యక్రమంలో సేవా భారతి ట్రస్ట్ చైర్మన్ బి. సీతారామయ్య, ట్రస్టీలు సీఎస్ఆర్ మూర్తి, పీఎస్ఆర్ మూర్తి, ఎస్ఎస్ బైరెడ్డి, ఉమామహేశ్వరరావు, నాగేశ్వరరావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఐఆర్‌డీలో ‘స్వచ్ఛభారత్’

ఏజీవర్సిటీ: రాజేంద్రనగర్‌లోని ఎన్ఐఆర్‌డీలో మహాత్మగాంధీ జయంతి సందర్భంగా ‘స్వచ్ఛభారత్’ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్ఐఆర్‌డీ నుంచి రాజేంద్రనగర్‌లోని కమాన్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం రోడ్లకు ఇరువైపుల ఉన్న చెత్తను తొలగించి, వీధులను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఐఆర్‌డీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ నరేంద్రకుమార్, రిజిస్ట్రార్ మనోజ్‌కుమార్, అసిస్టెంట్ డైరెక్టర్ రఘు తదితరులు పాల్గొన్నారు.

బఫర్ జోన్‌లో ‘నిథమ్’ భవన నిర్మాణం

కోర్టు ఆదేశాలతో పాక్షికంగా కూల్చివేత


పాక్షికంగా కూల్చివేసిన భవనం

గచ్చిబౌలి: చెరువు బఫర్ జోన్‌లోను ప్రభుత్వ రంగ సంస్థలు ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టడం వివాదాస్పదం అవుతోంది. రామన్న కుంటలో నిథమ్ నిర్మించిన భవనాన్ని ఎట్టకేలకు పాక్షికంగా కూల్చివేయడం చర్చనీయాంశంగా మారింది. గచ్చిబౌలిలోని నిథమ్ (నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్) రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల భాగస్వామ్యంలో కొనసాగుతోంది. నిథమ్ క్యాంపస్‌లోని గచ్చిబౌలి సర్వే నెంబర్ 71లో మూడు ఎకరాల విస్తీర్ణంలో రామమ్మ కుంట విస్తరించి ఉంది. చెరువు బఫర్ జోన్‌లో నిథమ్ నిర్మించిన భవనాన్ని హైకోర్టు ఆదేశాలతో పాక్షికంగా కూల్చివేసిన విషయం తెలిసిందే.

12 ఏళ్ల క్రితం నిర్మాణం ప్రారంభం

తరగతి గదుల కోసం 2012-13వ విద్యా సంవత్సరంలో పరిపాలన భవనం పక్కన్నే రామమ్మ కుంటను ఆనుకొని రూ. 1.6 కోట్ల వ్యయంతో కొత్త భవన నిర్మాణం ప్రారంభించారు. ఠాకూర్ రాజ్ కుమార్‌సింగ్ హైకోర్టులో పిల్ వేయడంతో నిర్మాణపు పనులు నిలిచిపోయాయి. నిథమ్ డైరెక్టర్‌గా చిన్నంరెడ్డి బాధ్యతలు చేపట్టారు. ఆయన ప్రభుత్వంతో మాట్లాడి నిలిచిపోయిన భవనంతో పాటు మరికొన్ని భవనాల నిర్మాణం చేపట్టారు. భవన నిర్మాణ పనులు పూర్తి కావడంతో 2023లో నీటి వనరులను కాపాడలనే లక్ష్యంతో హ్యూమన్ రైట్స్ అండ్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ సెల్ సభ్యురాలు, లా విద్యార్థి ఠాకూర్ ఇంద్రజ సింగ్ బఫర్ జోన్‌లో నిథమ్ భవన నిర్మాణం చేపడుతుందని హైకోర్టులో పిల్ వేశారు.

అనుమతి లేకుండా నిర్మాణం

రామమ్మ కుంట బఫర్ జోన్‌లో అనుమతి లేకుండా నిర్మించిన భవనానికి ఎలాంటి అనుమతి తీసుకోలేదని పిటీషనర్లు ఆధారాలను కోర్టుకు సమర్పించారు. బఫర్ జోన్‌లో అనుమతి లేకుండా భవన నిర్మాణం చేపట్టారని కోర్టుకు తెలిపారు. హైకోర్టు చీఫ్ జస్టిస్ అలోక్ అరాదే, అనీల్ కుమార్ జూకంటి ద్వి సభ్య ధర్మాసనం బఫర్ జోనల్‌లోని భవనాన్ని తొలగించాలని తీర్పు వెలువరించింది.

పాక్షికంగా కూల్చివేత.. రూ. 25 లక్షల నష్టం

హైకోర్టు ఆదేశాలతో నిథమ్ నివారణ చర్యలకు ఉపక్రమించింది. సంబంధిత ఈఈ రామకృష్ణ సమక్షంలో భవనాన్ని కొంత మేరకు కూల్చివేశారు. జీహెచ్‌ఎంసీ లేదా ఇరిగేషన్ అధికారులు కూల్చివేతలు చేస్తే భవనం ఎందుకు పనికిరాకుండా పోతుందనే భావనతో వారే కూల్చి వేశారు. కాని రామమ్మ కుంటను బ్యూటిఫికేషన్ పేరిట చుట్టూ పూడ్చివేతలు చేపట్టారు. బఫర్ జోన్ సరిగా నిర్ధారణ కాలేదనే విమర్శలు ఉన్నాయి. అంతేకాకుండా నిర్మాణాలకు అనుమతులు లేకుండా చేపట్టారని తెలుస్తోంది. ప్రభుత్వ విభాగాలైనా జీహెచ్‌ఎంసీ అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. అవేవీ పట్టవన్నట్లుగా నిథమ్ మేనేజ్‌మెంట్ వ్యవహరించడం చర్చనీయాంశంగా మారింది.

> **బఫర్ జోన్‌లో ఉన్న భాగాన్ని తొలగించాం**
>
> ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి రామమ్మ కుంటలో బఫర్ జోన్‌ను గుర్తించామని నిథమ్ ఈఈ రామకృష్ణ తెలిపారు. హైకోర్టు ఆదేశాల ప్రకారం నిర్ణీత గడువులోపు మేమే కూల్చివేశామన్నారు. బఫర్ జోనల్‌లో గ్రీనరీ అభివృద్ధి చేస్తామని కోర్టు ఆదేశాలు తప్పకుండా పాటిస్తామన్నారు. - రామకృష్ణ, నిథమ్, ఈఈ

మంజీరా పైప్‌లైన్ రోడ్డు అభివృద్ధికి రూ. 3.92 కోట్లు


రోడ్డుపై గుంతలను పరిశీలిస్తున్న జగదీశ్వర్‌గౌడ్

చందానగర్: చందానగర్, హఫీజ్‌పేట్ డివిజన్ల పరిధిలోని మంజీరా పైప్‌లైన్ రోడ్డు అభివృద్ధికి సుమారు రూ.3.92 కోట్లు మంజూరు అయ్యాయని శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ పేర్కొన్నారు. బుధవారం డివిజన్‌ల పరిధిలోని ఆర్టీసీ కాలనీ వద్ద గుంతలుగా ఏర్పడిన రోడ్డు స్థానికులతో కలిసి ఆయన పరిశీలించి, మై హోమ్ గేటెడ్ కమ్యూనిటీ అసోసియేషన్ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నియోజకవర్గం అభివృద్ధి కొరకు సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకువెళి అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. మంజీరా పైప్‌లైన్ రోడ్డు రెండు భాగాలుగా రోడ్డు పనులు చేపట్టనున్నామన్నారు. లింగంపల్లి బస్టాప్ నుంచి హుడా కాలనీ ఓల్డ్ పోలీస్ స్టేషన్ వరకు మై హోమ్ నుంచి వైశాలి నగర్ వద్ద ఉన్న విజేత సూపర్ మార్కెట్ వరకు రూ. 1.97 కోట్లతో, విజేత సూపర్ మార్కెట్ నుంచి హఫీజ్‌పేట్ ఫ్లైఓవర్ వరకు రూ. 1.95 కోట్లతో రోడ్డును అభివృద్ధి చేయనున్నామన్నారు. నాయకులు శేఖర్, కరుణాకర్‌రెడ్డి, మై హోమ్ అధ్యక్షుడు ప్రశాంత్, శ్రీశైలం, మురళీ, సాయినాథ్, కృష్ణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.